వైఎస్ఆర్
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 01 డిసెంబర్ 2025

## వరి పంట ఇంటికి చేరేవరకు రైతుల్లో ఆందోళన

మైదుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:
డిట్వా తుఫానుల వల్ల వరి పంట ఇంటికి చేరేవరకు రైతుల్లో ఆందోళన,అధిక వర్షాల కారణంగా వరి పంట దెబ్బతినే ప్రమాదం ఉంది, ఎందుకంటే పంట నేలకొరగడం, పొలాలు నీట మునగడం వంటివి జరుగుతాయి. ఈ పరిస్థితి వల్ల రైతులు భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది, ఎందుకంటే చేతికి వచ్చిన పంట దెబ్బతిని నష్టం చేకూరుస్తుందేమోనని రైతుల ఆందోళన మొదలైంది.తుఫాను ఇలాగే కొనసాగితే వరి పంట నేలకొరుగుతుంది. భారీ వర్షాల వల్ల పొలాలు నీట మునిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి.ఇలా జరిగినప్పుడు, పెట్టుబడి తిరిగి రాక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు.



## ఈ జ్యోతి నిజమైన బంగారం



పులివెందుల నవంబర్ 30 ప్రభాతవార్త :
తెలంగాణలో జరుగుతున్న సమావిధన్ శక్తి రన్ ఓపెన్ క్యాటగిరిలో సింహాద్రిపురం మండలం దిద్దికుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్ప గారి శివ జ్యోతి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల 3 కిలోమీటర్ల పరుగు పందెంలో శివజ్యోతి తన అసాధారణ నైపుణ్యాలతో ప్రదర్శించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది సమావిధన్ శక్తి రన్ లో మరో స్వర్ణం గెలిచింది. ఆమె ఖాతాలో ఇది రెండో స్వర్ణం కావడం విశేషం. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే ఆమె రాష్ట్ర స్థాయిలో రెండు స్వర్ణాలు గెలుచుకోవడం విశేషం రాష్ట్ర స్థాయిలో నిలకడగా రాణిస్తున్న ఆంధ్రప్రదేశ్ అథ్లెట్.. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే జోరు కొనసాగిస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది.

## వాతావరణ శాఖ హెచ్చరికలతో పాఠశాలలకు సెలవు

కడప, నవంబర్ 30, ప్రభాతవార్త
"దిత్వా" తుఫాను హెచ్చరికల నేపథ్యంలో.. వై యస్ ఆర్ కడప జిల్ల కలెక్టర్ ఆదేశములు మేరకు ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలకు ..రేపు అనగా 01.12.2025 ( అనగా సోమవారం) విద్యాశాఖ సెలవు ప్రకటించారు ఎవరైనా స్టడీ క్లాసుల పేరుతో కానీ, అదనపు తరగతుల పేరుతో కానీ పాఠశాల నిర్వహించిన వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలను ఇంటి వద్ద సురక్షితంగా ఉంచి, బయటకు పంపకుండా జాగ్రత్త వహించవలసినదిగా వివిధ శాఖల సమన్వయంతో తగు సూచనలను చేరవేయాలని తెలియజేశారు.

## పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి, నవంబర్ 30: ప్రభాతవార్త
డిసెంబర్ 1, సోమవారం జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని దిత్వా తుఫాను నేపథ్యంలో తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి.. స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు.. జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వారు నమోదు చేసుకున్న అర్జీలు మరియు వాటి యొక్క పరిష్కార స్థితి గురించి సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 కి నేరుగా సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# రాజంపేట జిల్లా కేంద్రం కోసం కూటమికి సెగ

### వైసీపీ మినహా ఏకమైన రాజకీయపక్షాల నేతలు
### ఉద్యమానికి నేను సైతం... రైల్వేకోడూరు ఎమ్మెల్యే
### చంద్రబాబు, పవన్ మనసులు మారాలని భక్తకన్నప్పకు వినతి



రాజంపేటలో జిల్లా కేంద్రం కోసం ఆందోళన లోవివిధ వర్గాల ప్రతినిధులు




భక్తకన్నప్పకు వినతి పత్రం అందజేసిన జెఎసి నేతలు

రాజంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త
రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కూటమి నేతలు కూడా ఉద్యమానికి సిద్ధమయ్యారు. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో వైసిపి మినహా అన్ని రాజకీయ పక్షాలు ఏకతాటిపైకి వచ్చాయి. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రజల మనోభావాలకు అనుగుణంగా రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ఆందోళనకు మద్దతు పలికారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తతంశెట్టి నాగేంద్ర కూడా జిల్లా కేంద్రం కోసం తమవంతు మద్దతు ఇస్తామని ప్రకటించారు. అంతే కాకుండా అధిష్టానం దృష్టికి ప్రజల ఆకాంక్షలు తీసుకెళ్తామని పేర్కొన్నారు. మరోవైపు జనసేన రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ ఇప్పటికే తాము రాష్ట్ర మంత్రి నాదెళ్ల మనోహర్ దృష్టికి రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరామని ఆయన సానుకూలంగా స్పందించారని, త్వరలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కూడా కలిసి ప్రజల మనోభావాలు వివరిస్తామన్నారు. కాగా ఆదివారం రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలని ఇది వర్గాలకు చెందిన మేధావులు ఉద్యమానికి మేము సైతం అంటున్నారు. రాజంపేట పరిసర ప్రాంతాలకు కు చెందిన అనేక మంది ఇంజనీర్లు,డాక్టర్లు న్యాయవాదులు, విశ్రాంతపోలీస్ ఆఫీసర్లు,ఉపాధ్యాయులు,అన్ని వర్గాలకు చెందిన ఉద్యోగస్తులు..వ్యాపారవర్గాలు..సాధారణ పౌరులు ముక్తా కంఠం తో రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలని నినదించారు. ఈ కార్యక్రమం లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నట్లు జిల్లా సాధన సమితి ప్రతినిధి తరిగోపుల లక్ష్మీనారాయణ తెలిపారు. మరోవైపు రాజంపేట జిల్లా కేంద్రం జేఏసీ ఆధ్వర్యంలో ఊటుకూరులో భక్తకన్నప్ప కు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాజంపేటలో జరిగిన ఎన్నికల సభలో రాజంపేట ను జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇచ్చారనీ,వారికి మంచి మనసును కలిగించి శివయ్యకు కంటిని దానం చేసినటువంటి మహా పరమ భక్తుడైనటువంటి భక్త కన్నప్ప ద్వారా చంద్రబాబు నాయుడు యొక్క మనసు ఇచ్చిన హామీ నెరవేర్చాలని వేడుకుంటూ అక్కడున్నటువంటి వాళ్ళు అయ్యప్ప భక్తులు జేఏసీ ఆధ్వర్యంలో పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, రెడ్డి నాయుడు, నందగోపాల్, రవీంద్రబాబు, మహదేవయ్య, చల్లా సుధాకర్ ఊటుకూరు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో భాగస్వామ్యం రాజంపేట ను అన్ని వసతులు కలిగినటువంటి రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ భక్తకన్నప్పకు, అన్నమయ్యకు, విన్నవించుకోవడం జరిగింది.

## జీర్ణకోశ పేగు సమస్యపై అవగాహన సదస్సు



రాయచోటి నవంబర్ 30 ప్రభాతవార్త
జీర్ణాశయం ప్రేగుల్లో కలిగేటువంటి సమస్యలపై జనరల్ మరియు లాప్రోస్కోపి సర్జన్ డాక్టర్ హేమంత్ కుమార్ వారి సౌజన్యంతో ఆదివారం చిత్తూర్ రోడ్ లో గల ఫయాజ్ ఫంక్షన్ హాల్ అన్నమయ్య గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేగు జీర్ణకోశ వ్యాధుల ప్రముఖ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ జీర్ణాశయం ప్రేగుల్లో కలిగేటువంటి సమస్యలపై క్లుప్తంగా వివరించారు. గ్యాస్ట్రిక్, పైల్స్ వంటి జబ్బులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నావ్ వైద్యుల దగ్గరికి ఇలాంటి జబ్బులతో వచ్చే రోగులకి ఎలాంటి వైద్యం అందించాలి అనే విషయాలపై క్లుప్తంగా వివరించారు ఆర్ఎంపీ పి.ఎం.పి అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే రాజశేఖర్ రెడ్డి పాల్గొని రెడ్ క్రాస్ సొసైటీ గురించి తెలియజేశారు అనంతరం అన్నమయ్య జిల్లా గ్రామీణ ఆర్ఎంపీ పి ఎంపీ లు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెవిఎస్ నాయుడు గౌరవ అధ్యక్షులు మహాల్ రవీంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి డి వి ఎస్ రాజు వైస్ ప్రెసిడెంట్ ఎం.వి రమణ ట్రెజరర్ దొరబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ వీర శంకర్ జాయింట్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి రైల్వే కోడూర్ ప్రెసిడెంట్ శివయ్య వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ అన్ని మండలాల ఆర్ఎంపి పి.ఎం.పి లు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా గౌరవం పక్కనపెట్టి నాయకులు మానంలో మునిగిపోయారు

నందలూరు నవంబర్ 30 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లా పేరు ఉంది కానీ పరిపాలన ఎక్క?..అన్నమయ్య నడయాడిన ప్రాంతంతో సంభంధం లేకుండా జిల్లా కేంద్రం ఏర్పాట్లు. ..గత పాలకుల, ప్రజాప్రతినిధులు అనాలోచిత నిర్ణయం నేడు ఈ ప్రాంత ప్రజలకు శాపంలా మారిన వైనం. ..రాజంపేట జిల్లా కేంద్రం కోసం పోరాడే నాయకులు కరువయ్యారు .జిల్లా కేంద్రం కోసంపోరాడే నాయకత్వం లేకపోవడంతో ప్రజల్లో పెరుగుతున్న అసహనం.అన్నమయ్య జిల్లా ఇది ఒక ప్రాంతానికి మాత్రమే కాదు ఒక మహానుభావుడి స్ఫూర్తికి ప్రతీక కానీ ఈరోజు వాస్తవం ఏమిటంటే ఈ జిల్లాకు పేరు ఉంది కానీ పాలనాధికారం అన్నమయ్య కు ఎటువంటి సంభంధం లేని ప్రాంతానికి గత పాలకులు కట్టపెట్టారు. గత 5 సంవత్సరాలనుండి సామాన్య ప్రజలు చిన్నపాటి నాయకులు పోరాడుతున్నా ఫలితం కనిపించడం లేదు కారణం జిల్లా కేంద్రం కోసం, దాని హక్కులు, సాధికారిత కోసం ముందుకు వచ్చి పోరాడే బలమైన నాయకత్వం, నాయకుడు మాత్రం కనబడడంలేదు.జిల్లా పేరును మోస్తున్నాం కాబట్టి అభివృద్ధి, పరిపాలన కూడా తగిన స్థాయిలో లభించాలి కానీ జరుగుతున్నది దానికి పూర్తి విరుద్ధం. అన్నమయ్య జిల్లా అనేది కేవలం మ్యాప్‌లో ఉన్న పేరు మాత్రమే అయిపోయింది. నిజ జీవిత పరిపాలన మాత్రం రాయచోటి చుట్టూనే తిరుగుతోంది. ఇది ప్రజలు ఏళ్లతరబడి కోరుకున్న జిల్లా ఏర్పాటుకు ఉన్న అసలు ఉద్దేశాన్ని ప్రశ్నించేలా ఉంది.అన్నమయ్య జిల్లా పేరిట గర్వపడాలి కానీ మా హక్కుల కోసం పోరాడే నాయకులు ఎక్క?జిల్లా పనులు, నిధుల కేటాయింపు, పరిపాలనా ప్రాధాన్యత ఇవన్నీ కూడా రాయచోటి కేంద్రంగా మారిపోవడం ప్రాంతీయ అసమానతను మరింత లోతుగా పెంచుతోంది. ప్రజలు ఆశించిన సమతుల అభివృద్ధి దూరమవుతోంది.నిజానికి, జిల్లా ఏర్పడిన తర్వాత నాయకత్వం మరింత బలంగా నిలబడాలి. జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ప్రత్యేక ప్రయోజనాలు మౌలిక వసతులపై దృష్టి పెట్టే రాజకీయ సంకల్పం అవసరం. కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తే ఆ ధైర్యం, ఆ ఆవేశం, ఆ నిబద్ధత ఎక్కడా కనిపించడం లేదుఅన్నమయ్య జిల్లా పేరుకు గౌరవం రావాలంటే దాని హక్కుల కోసం నిలదీసే నాయకత్వం తప్పనిసరి. జిల్లా పేరు కేవలం అధికారిక గెజిట్‌లో మాత్రమే మిగిలిపోతుంది, ప్రజల జీవితాల్లో కాదు.



## తుఫాను ప్రభావంతో నేలకొరిగిన వరిపంట



నేలకొరిగిన పంటను చూపుతున్న మహిళారైతు

గుర్రంకొండ, నవంబర్ 30, ప్రభాతవార్త
తుఫాను ప్రభావంతో నోటికొచ్చిన వరిపంట నేలకొరుగుతుంటే రైతులు ఏమి చేయలేని స్థితిలో నిస్సహాయులుగా వున్నారు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఇక రేపోమాపో కోతకోసే సమయంలో ఇలా నేలపాలపు కావడం రైతుల బాధ చెప్పుకోలేనిది. ఇక రెండురోజులు ఇలా వర్షాలు పడినట్లయితే మలక రావడం తప్పదని గగ్గోలు పెడుతున్నారు. కొంతమంది రైతులు వరికోత మిషన్‌ను పిలిపించుకొని గట్లుపై నిలబెట్టి వర్షం ఆగితే కోత మొదలు పెడుతామని ఆశతో ఎదురు చూస్తున్నారు. 2025లో వర్షాలు పడినట్లు ఎప్పుడూ పడలేదని రైతులు చెబుతున్నారు. తుఫాను ఇంకా మూడు రోజులు వుందని వాతావరనశాఖవారు హెచ్చరించడంతో రైతులు దిగులు పడుతున్నారు. నేలకొరిగిన వరిపంటను కోతకోయడం అంటే ఒడ్లు సగానికిపైగా రాలిపోతాయని అందుకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ మారుమోగిన హిందూ సమ్మేళన కార్యక్రమం





బ్రహ్మంగారిమఠం నవంబర్ 30 ప్రభాతవార్త
ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో హిందూ సమ్మేళన కార్యక్రమం వేలాది మంది జనాలతో జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలతో మారు మోగిపోయిన హిందూ సమ్మేళన సభ ప్రాంగణం మొదటగా బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల సెంటర్ నుండి వివిధ రకాల సాంస్కృత కార్యక్రమాలతో పోలీస్ స్టేషన్ దగ్గర గల ప్రాంగణం వరకు అత్యంత వైభవంగా జరిగాయి సభలో చిన్నారుల నృత్యాలు వేషాధారణలు, చిన్నారుల అమూల్యమైన సందేశాలు అక్కడి ప్రజలను ఆకట్టుకున్నాయి కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగావరాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మనమంతా హిందువులం కులం మన ఇంటి వరకే పరిమితం గడప దాటితే మనమంతా హిందువులం అనే భావన నిర్మాణం చేయడం ఈ హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశం అంటూ శ్రీ అచలానంద ఆశ్రమథాధిపతి శ్రీ విరజానంద స్వామి అన్నారు. శ్రీ ఈశ్వరి దేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార స్వాములు వారు వేదాలు ఉపనిషత్తులు, మంత్రోచ్ఛారణలు, యజ్ఞాలు హోమాలు, అనాది కాలం నుండి వస్తున్న హిందూ ధర్మం ఎంతో గొప్పదని వారు ప్రజలకు వివరించారు అతి శక్తివంతమైన మంత్రం ఓంకారం అంటూ ఓంకార శబ్దాలను పలికించారు. మనమంతా భారతీయులం మన ధర్మం హిందూ ధర్మం మనమంతా కలిసికట్టుగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎస్ ఎస్. ప్రాంతీయ నిర్వహణ సభ్యులు యుగంధర్ జి శ్రీమతి రాష్ట్ర సేవికాసమితి మండల కార్యవాహిక బయన బోయిన రమాదేవి, ఇందు సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ముఖ్య పాత్ర పోషించారు.ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రావడం జరిగింది.

## నేడు పింఛన్ల పంపిణీ

దువ్వూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:
మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలో 7106 మంది వితంతువులు, వికలాంగులు, వృద్ధుల పెన్షన్లు ఉన్నారని వారికి 3కోట్ల 5 లక్షల 59వేలు విడుదల చేశారని అన్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుండి సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. ఇందుకు గాను 126 మంది సిబ్బందిని నియమించామని పేర్కొన్నారు.

## విద్య వైద్యం పట్టించుకోని కూటమి ప్రభుత్వం

పీలేరు నవంబర్ 30 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్న పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి పనికివచ్చే విద్యను ప్రజలకు నిత్యం అవసరమై ప్రాణాలతో బయటపడాలన్న ముఖ్యంగా కావలసింది వైద్యమును గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కలికిరి పట్టణములు మండల పార్టీ కన్వీనర్ చింతల రమేష్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకమునకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఎన్నో రకాల సదుపాయాలు కల్పిస్తామని మాయమాటలతో గారడి చేయడమే కాకుండా ప్రజలను మభ్యపెట్టి అన్ని వర్గాల తెగల జాతులపై ప్రేమ చూపించడమే కాకుండా ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎన్నో రకాల రాయితీలు ప్రకటించి అధికారంలోకి రాగానే రాయితీలను పక్కన పెట్టడమే కాకుండా కనీసం వైకాపా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు సైతం ఆటంకం కలిగిస్తూ ఉచిత మాటలను ఉత్పత్తి వాగ్దానాలతో కాలం గడుపుతున్నారని వారు విమర్శించారు ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓర్చుకుపోక తప్పదని ఆయన హెచ్చరించారు ఇకనైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజా సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, బాబు రెడ్డిలు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు పనిచేసిన సమయంలో ప్రతి పల్లెకు ప్రజల ఆరోగ్యం కొరకు 104 వాహనముతో పాటు 108 సౌకర్యము సౌకర్యము కల్పించిన ఘనత గత వైకాపా ప్రభుత్వం దేనిని వారన్నారు ఈ సమావేశంలో వైకాపా నాయకులు అనీఫ్ బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వద్దే హరి

## రైతుల భూములకు నష్టపరిహారం ఇవ్వకపోతే ఆందోళన తప్పదు

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:
స్థానిక టేకూరుపేట ఆంజనేయ స్వామి గుడి ముందు పోరుమామిళ్ల చెరువు కింద ఉండే చెర్లోపల్లి రెవెన్యూ బాధితుల సదస్సు ఆదివారం పోరుమామిళ్ల మండల రైతు సంఘం యన్ భైరవప్రసాదు, కల్లూరి రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మినేని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల చెరువు నీటి కారణంగా ముంపుకు గురి అవుతున్న 10 గ్రామాలకు సంబంధించిన 1239 ఎకరాల పంట పొలాలను కృష్ణా జలాల ముంపు నుండి కాపాడాలని అలా సాధ్యం కాని పక్షంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలనీ వారు డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల చెరువు క్రింద పోరుమామిళ్ల మండలంలోని టేకూరు, టెకూరుపేట, తిరంగలాపురం, సూరుసిద్ది పల్లె, దాసరి పల్లె తిమ్మారెడ్డి పల్లె, కవల కుంట్ల, తోకల పల్లె, కొర్రపాటి పల్లె తదితర గ్రామాలకు సంబంధించిన సుమారు 1239ఎకరాల వ్యవసాయ పంట భూములు బ్రహ్మ సాగర్ జలాశయం నుండి వచ్చిన నీటితో అక్టోబర్ నెల చివరలో మునిగిపోయాయని వారు తెలిపారు.ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి వేల రూపాయలు ఖర్చు పెట్టి రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, సొద్ద, చిక్కుడు, కాకర, బీర, చౌల కాయలు వంటి కూరగాయల పంటలు పూర్తిగా మునిగిపోయాయి. ఒక్కొక్క రైతు ఎకరానికి సగటున 30 వేల రూపాయల నుండి 40 వేల రూపాయలు ఈ పంటలపై పెట్టుబడిగా పెట్టారని ఒక రూపాయి కూడా రైతుకు చేతికి రాలేదని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు పంటలన్నీ కోల్పోయారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయడంలో కూడా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామానికి 5,6 మంది రైతులకు మాత్రమే నష్టపోయారని జాబితా రూపొందించడం సరైనది కాదని ఆయన తెలిపారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఎకరాకు 15 లక్షలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. భూ సేకరణ చట్ట ప్రకారము ప్రతి రైతుకు భూమి చూపించి వారికి 15 లక్షలు ఎకరాకు ప్రభుత్వం నష్టపరిహారం కట్టించాలని వారు అన్నారు ఈ సందర్భంగా చెర్లోపల్లె రెవెన్యూ మునక ప్రాంత పోరాట రైతాంగ నూతన కమిటీ కన్వీనర్ గా భైరవ ప్రసాద్ కల్లూరు రాజారెడ్డి ఎన్నిక జరిగింది వీరితోపాటు గ్రామానికి ఇద్దరు చొప్పున 30 మంది కమిటీ సభ్యులు తిరుమల కొండారెడ్డి పోల్ రెడ్డి గురువి రెడ్డి అబ్బిరెడ్డి నాగిరెడ్డి పుల్లారెడ్డి దశరమిరెడ్డి కృష్ణారెడ్డి ఆదినారాయణ రెడ్డి నాగభూషణం చెన్ను వెంకటసుబ్బయ్య జయమ్మ తెలిపారు విజయ స్వామి గురవయ్య విజయ శేఖర్ రెడ్డి ఓబయ్య రామచంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.



## దిత్వా తుఫాన్‌తో రైతుల్లో ఆందోళన

దువ్వూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:
రెండు రోజులుగా దిత్వా తుఫాన్ ప్రభావంతో వర్షం కురుస్తుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఆదివారం తెల్లవారుజాము నుండి వర్షం రావడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం వరి పైరు పొట్ట, చిరు పొట్ట దశలో ఉంది. అక్కడక్కడ పూర్తిగా దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇటువంటి సమయంలో వర్షాలు రావడంతో వరి రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే మొక్కజొన్న, అరటి, కేపి ఉల్లి రైతులు వర్షాలతో పాటు గిట్టుబాటు ధర లేకపోవడంతో పూర్తిగా నష్టపోయారు. ఉన్న వరి పంట అయినా మంచి దిగుబడి వస్తుందని సమయంలో తుఫాన్ ప్రభావంతో వర్షాలు రావడంతో రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వరి పంటకు ఉష్ణోగ్రత తగ్గి చలి, వర్షం ఎక్కువ అయితే అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందని, దీంతో పూర్తిగా దిగుబడి తగ్గిపోతుందన్నారు. వర్షాల ప్రభావంతో వరి కంకులు తెల్ల కంకులుగా మారే అవకాశం ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా దిత్వా తుఫాన్ ప్రభావం ఎక్కువగా వర్షం పడకపోయినా చల్లటి వాతావరణం, చిరుజల్లులతో వరి పంటకు పూర్తి నష్టం కలిగిస్తుందని చెప్పవచ్చును. అలాగే మినుము, జొన్న, వేరుశనగ, శనగ పంటలు కూడా ఈ వర్షం దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ ఏడాది రబి, ఖరీఫ్ సీజన్లో వచ్చిన వర్షాల వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకపోయినా నష్టాలు కలిగిస్తుంది. దిత్వ తుఫాను ప్రభావంతో అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. ముందుగా కేసి కెనాల్ లో నీటిమట్టాన్ని పూర్తిగా తగ్గించి వేశారు. అలాగే కుందునది తీర ప్రాంతంమైన గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారులచే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.



## ఉచిత వైద్య శిబిరం



రామసముద్రం నవంబర్ 30 ప్రభాతవార్త

రామసముద్రం మండల కేంద్రంలోని దిగువపేట లోని తూర్పు పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం శ్రీ చిన్న పిల్లలు జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ లు సుబ్రహ్మణ్యం, రేవతి ఈ ఉచిత శిబిరం లో కీళ్ళ నొప్పులు, గుండె కు సంబం దించిన వ్యాదులు, కిడ్నీ సమస్యలు కలిగిన వారికి మహిళలు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి తరుపున 70 మంది ఓపీ లు ఉచిత వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా ఆసుపత్రిలో అత్యాధునిక ఎన్ ఐ సి యు వెంటిలేటర్ సౌకర్యం కలదని, పుట్టినప్పుడు ఏ దవని శిశువులకు ప్రత్యేక చికిత్స, ఊపిరి తీసుకోవడంలో సమస్యలకు చికిత్స బరువు తక్కువగా పుట్టడం నెలలు తక్కువగా పుట్టడం మూర్చ, కామెర్లు ఇన్ఫెక్షన్ నెమ్ము ల్యాబ్, ఎక్స్ రే, ఈ సి జి అత్యవసర సేవలు 24 గంటలు అందిస్తామన్నారు. రక్త హీనత రక్త సంబందించిన వ్యాధులకు కోలెస్ట్రాల్ గర్భిణీ స్త్రీలకు షుగర్, బిపి ప్రత్యేకంగా చూపడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్నా డాక్టర్ లు సుబ్రహ్మణ్యం, జి రేవతి, పుష్ప, స్వప్న, హర్షియ, సమీరా, రెబ్బాన్, రెడ్డెప్ప

## టిడిపి సీనియర్ నాయకులు మృతి

రామసముద్రం నవంబర్ 30ప్రభాతవార్త

రామసముద్రం మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కాపునేత మేస్త్రి రామచంద్ర 65 ఆదివారం గుండె పోటు తో మృతి చెందారు. ఆదివారం సాయంత్రం ఇతనికి గుండె పోటు రాగా ఇతనిని హుటాహుటిన పుంగనూరు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు మదనపల్లెలో రెఫర్ చేసారు. అయితే మదనపల్లె కు వెళ్ళే లోపే మార్గమధ్యం లో రామచంద్ర తుది శ్వాశ వదలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు ఇతని పార్థివ దేహానికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామచంద్ర ఆకస్మిక మృతి పట్ల మండల టిడిపి నేతలు, కాపునేతలు దిగ్భ్రాంతి చెందారు. రామచంద్ర మరణం పార్టీకి తీరని లోటని, వీరి కుటుంబానికి టిడిపి పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ పేర్కొంటూ మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పల్లెపండుగ సిమెంట్‌రోడ్డు బిల్లులు చెల్లించండి

గుర్రంకొండ, నవంబర్ 30, ప్రభాతవార్త



గ్రామాలలో పల్లెపండుగ క్రింద సిమెంట్‌రోడ్డు పనుల బిల్లులు చెల్లించాలని గ్రామనాయకులు కోరుతున్నారు. సుమారు ఫిబ్రవరి, మార్చి నుండీ వేసిన సిమెంట్ రోడ్డుపనులు చేయించినా ఇంత వరకూ బిల్లులు పడకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ అధికారికి మొరపెట్టుకొన్నా రేపుమాపు అంటూ కాలం గడుపుతున్నట్లు తెలిపారు. సిమెంట్ రోడ్డు వేయించిన రెండువారాలలోనే బిల్లులు చెల్లిస్తామని చెప్పిన ఎఇలు కూడా ఎప్పుడు వస్తాయో తెలియక సతమత మవుతున్నారు. సిమెంట్‌రోడ్లు క్యూరింగ్ తరువాత అధికారులు రికార్డులు చేసినా ఫలితం లేకపోయిందని వ్యక్తం చేశారు. 15 గ్రామాల నాయకులు బయటికి చెప్పుకోలేక పార్టీని ఎత్తి చూపినట్లు అవుతుందని మదనపడుతున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి బిల్లులు త్వరగా వచ్చేలా చూడాలని నాయకులు కోరుతున్నారు.

## పంటలపై అడవి పందపుల దాడి

గుర్రంకొండ, నవంబర్ 30, ప్రభాతవార్త

పంట పొలాలపై అడవి పందులు దాడి చేసి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిలగడదుంప, వేరుశెనగ విత్తనాలు, వరినార్లుపై దాడులు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. అటవీ ప్రాంతము దగ్గర వున్న పంటలపై ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. కొంతమంది రైతులు పొలాల దగ్గర మైకులు రకరకాల సౌండ్‌లతో అమర్చినా దాడులు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. అటవి ప్రాంతాలలో వున్న పంటలకు ప్రభుత్వం కంచెను ఏర్పాటు చేయలని రైతులు కోరుతున్నారు.

## మహాకవి సమ్మేళనంలో జింకాకు సన్మానం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాత వార్త

అనంతపురంలోని జిల్లా పరిషత్ హాల్లో ఆదివారం రాయలసీమ సాంస్కృతికవేదిక ఆధ్వర్యంలో జరిగిన మహాకవి సమ్మేళనంలో పాల్గొని జింకాసుబ్రహ్మణ్యం సన్మానం పొందారు. రాయలసీమ ప్రసిద్ధ ప్రదేశాలపై 180 మంది కవులు పాల్గొని కవిత గానం చేశారు. డల్లాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కవి సమ్మేళనానికి అప్పిరెడ్డి పద్మనాభరెడ్డి అధ్యక్షత వహించి కవులను శాలువా మెమెంతో సత్కరించారు. సమావేశానికి ముందు ప్రముఖ కవులు డాక్టర్ శాంతి నారాయణ, బండి నారాయణస్వామి, ఏలూరు వెంకన్న తదితరులు ప్రసంగించారు . రాయలసీమ నలుమూలల నుంచి వచ్చిన కవులతో విజయవంతంగా ముగిసింది.

## అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాత వార్త



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రాయప్ప అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఇ హెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, గంగాధర్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాళ్లపల్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల టౌన్ తంబాబావి వీధి వాస్తవ్యులు, వైసిపి సీనియర్ నాయకులు రాళ్లపల్లి నరసింహులు తండ్రి రాళ్లపల్లి నరసింహులు ఆదివారం ఉదయం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమములో వైసిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ భజన పుల్లయ్య సతీమణికి అవార్డు

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 30ప్రభాతవార్త:




మండలంలోని హృదయ పేట గ్రామానికి చెందిన చెక్కభజన సామ్రాట్, హంస అవార్డు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన భజన పుల్లయ్య సతీమణి ఎస్. అయ్యవారమ్మ కు మదనపల్లి జై సింధూరి ఎంటర్ప్రైజెస్ వారు ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లిలో జై సుందరి ఎంటర్ప్రైజెస్ ఆడియో రికార్డింగ్ మొదలుపెట్టినప్పుడు చక్కటి మధురమైన పల్లె జానపద గీతాల బాణీ తో సీతారామ చెక్కభజనలు పాటలు రాయలసీమ ప్రజల గుండెల్లో మన్ననలను పొందిందని వారు అన్నారు. చెక్కభజనలో అనేక వందల క్యాసెట్ లలో పాటలు పాడి అందరి గుండెల్లో నిలిచిపోయిన గొప్ప కళాకారుడు ఎస్ .భజన పుల్లయ్య అని అన్నారు. అందుకే ఆయన సతీమణి అయ్యవారమ్మను పిలిపించి కళాకారులందరి సమక్షంలో శాలువా ,మేమంటో లిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మదరాసా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ



వేంపల్లె :నవంబర్ 30:(ప్రభాత వార్త)

కూటమి ప్రభుత్వం ఫారూఖ్ షబ్లీ ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ గా ఎంపిక కావడం పట్ల మదరాసా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు ఆదివారం వేంపల్లెలోని బిలాల్ మసీదు లోని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం ఎంహెచ్ పిఎస్ పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షబ్లీకి ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ పదవి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనలో ముస్లింలకు కూడ నామినేటెడ్ పదవులు ఇచ్చి రాజకీయంలో రాణించేందుకు స్థానం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం అన్నారు. ఫారూఖ్ షబ్లీకి ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకీ, ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబుకు, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ పదవి పొందిన ఫారూఖ్ షబ్లీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ అకాడమీ ద్వారా ముస్లిం మైనార్టీలకు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లభించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలోనే ముస్లిం మైనార్టీలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ కమిటీ సభ్యులు దర్బార్ వలి, మహమ్మద్ గౌస్, హుసేన్, అమీరుద్దీన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## వేంపల్లిలో టీడీపీకు మళ్ళీ పూర్వం

భారీ సంఖ్యలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక..



వేంపల్లె :నవంబర్ 30:(ప్రభాత వార్త)

వైసిపి నుంచి భారీ సంఖ్యలో టిడిపిలోకి 500 కుటుంబాలు చేరాయి. వీరిని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి ఆహ్వానం పలికి, పార్టీ కండువా ధరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వ పాలన పట్ల ఆకర్షితులై భారీ సంఖ్యలో టిడిపి లోకి రావడం, నియోజకవర్గ అభివృద్ధికి శుభపరిణామన్నారు. దీంతో టిడిపికీ పూర్వ వైభవం సంతరించుకుందని తెలిపారు. ఆదివారం వేంపల్లె పట్టణానికి చెందిన మైనారిటీ నేత మొండోడు గౌస్, బాబా, అబ్దుల్ వాహీద్, సుబహాన్, హబీబ్ ఆధ్వర్యంలో పక్కీర్ పల్లి, మదీనాపురం, బిడాలమిట్ట ప్రాంతాలకు చెందిన దాదాపు 500 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆ కుటుంబాలు వెల్లడించారు. అలాగే పార్టీ బలోపేతం, అభివృద్ధికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం, గౌరవ దక్కుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా కృషి చేద్దామని బిటెక్ రవి పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి, డ్రైనేజీ సమస్య పరిష్కా రం కోసం కృషి చేస్తామని, జిఎన్ఎస్ఎస్ ద్వారా కాలేటి వాగుకు నీరు తెప్పిం చి, స్థానిక పాపాగ్ని నదికి నీటిని విడుదల చేస్తామన్నారు. దీంతో తాగు, సాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం పథకం ద్వారా ముస్లిం మైనారిటీ కుటుంబాలు ఎక్కువ లబ్ధిపొందారని, టిడిపి కూటమి ప్రభుత్వం వీరికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేముల ఇంచార్జి పార్థసారథి రెడ్డి, వేం పల్లి ఇంచార్జి మారెడ్డి జోగిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామము నిరెడ్డి, కార్పొరేషన్ మాజి ఫైనాన్స్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, అమర్నా థరెడ్డి, శ్రీదేవి, జగన్నాథరెడ్డి, మల్లికార్జున, రామాంజనేయరెడ్డి, పుష్పనాథ్ రెడ్డి, ముస్లిం మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మహమ్మద్, దక్కారమేష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టీడీపీ నాయకులకు పరామర్శ

వేంపల్లి:నవంబర్ 30(ప్రభాత వార్త)



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్ కడప పార్లమెంట్ మైనరిటీ కార్యదర్శి ...అల్లబకాష్ (బక్షు ).. ను ఈ రోజు స్వగృహంలో ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా పరామర్శించిన తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ ..బీటెక్ రవి కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి

బద్వేలు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త



నెల్లూరూ జిల్లా వేదయపాలెం ఆర్టీసీ కాలనీ గంజాయి బెల్ట్ షాపులు మందు పదార్థాలు విచ్చలవిడిగా అమ్ముతూ అరాచకం సృష్టిస్తున్న రౌడీషీట్ అడ్డుకున్నందుకు సిపిఎం నాయకు డు పెంచలయ్యను అతి దారుణంగా హత్య చేయ6డం దుర్మార్గమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నె ల్లూరు జిల్లాలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలం చెందిందని ఆయన అన్నారు ఇట్లాంటి దారుణాలు నెల్లూరులో తరచుగా జరిగాయని గతంలో దారి కాచి మందుకు బానిసలు అయిన వ్యక్తులు మందుకు డబ్బులు ఇవ్వలేదని దారిన పోతున్న వ్యక్తిని అతి దారుణంగా చంపి కాలువలు వేయడం జరిగిందన్నారు. ఆ జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ, సిపిఎం నాయకులు పెంచలయ్య చంపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక టంగుటూరు ఉరుసు



టంగుటూరు ఉరుసు ప్రార్థనలో జగన్మోహన్ రాజు

నందలూరు,నవంబర్ 30 ప్రభాతవార్త

మత సమరసానికి ప్రతీక టంగుటూరు ఉరుసు అని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం టంగుటూరు ఉరుసు లో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఉరుసు కార్యక్రమానికి జరుపుకొని తమ ఐక్యతను చాటుకున్నారని ఆయన కొనియాడారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజుకి పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, దర్గా కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మందు బుద్ధి పిల్లలను వివేకవంతులను చేయడమే లక్ష్యం




బద్వేలు, నవంబర్ 30, ప్రభాత వార్త

చిన్నారులను విజ్ఞానవంతులుగా తీర్చడమే స్టార్ వోక్స్ ప్రధాన లక్ష్యమని స్టార్ వోక్స్ నిర్వాహకులు డాక్టర్ వరలక్ష్మి డాక్టర్ రియాజ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో ఉన్న ప్రముఖ వైద్యురాలు పద్మావతి ఆసుపత్రికి సమీపాన స్టార్ వోక్స్ ప్రధాన కార్యాలయాన్ని పద్మావతి ఆసుపత్రి చైర్మన్ పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆ సంస్థ నిర్వాహకులు డాక్టర్ వరలక్ష్మి డాక్టర్ రియాజ్ లు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తామన్నారు, ప్రధానంగా విద్యార్థులకు గ్రహణ శక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు మా సంస్థ ద్వారా లభ్యమవుతాయన్నారు, భాషా ప్రావీణ్యత పెంపొందింప చేస్తామన్నారు, మంద బుద్ధి కలిగిన చిన్నారులకు పలు రకాలైన వైద్య చికిత్సల ద్వారా వారిని తేజవంతులను చేస్తామన్నారు, నైపుణ్యం కలిగిన వైద్యుల ద్వారా సేవలను అందిస్తామన్నారు, స్టార్ వోక్స్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మీడియా ప్రతినిధి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలన్నారు, ఈ సంస్థ ద్వారా ప్రతి చిన్నారి ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం అధికంగా ఉందన్నారు, చిన్నారులకు క్రమశిక్షణ తో కూడిన మెరుగైన విద్యా బోధనలను గ్రహించే విధంగా స్టార్ వోక్స్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు, ఎంతో విలువైన ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని బద్వేల్‌లో ప్రారంభించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

## సైంధవలవణం మంచిది..



**ఉప్పు వీలైనంత తగ్గంచమని పదేపదే హెచ్చరిస్తోన్న ఆహార నిపుణులు సైంధవ లవణం చాలా మంచిదని చెబుతున్నారు. పెద్ద పెద్ద చెఫ్‌లు ఇది ఆరోగ్యకరమని, కొన్ని వంటల్లో ప్రత్యేకంగా దీన్నే ఉపయో గించమంటున్నారు. ఇంతకీ సైంధవ లవణం ఎందుకు మంచిదో, దాని వల్ల ఏమేం లాభాలున్నాయో చూద్దాం.**

పింక్‌సాల్ట్‌లో సోడియం, క్లోరైడ్, సల్ఫర్, ఐరన్, పొటాషియం, మెగ్నీసియం, మాంగనీస్, కాపర్, జింక్‌లు ఉన్నాయి. మామూలు ఉప్పు వాడటం వల్ల వచ్చే అనారోగ్యాలు దీని వల్ల రావు. సైంధవలవణాన్ని ఉపయోగించడం వల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగి స్తుంది. సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువ. కనుక శరీరంలో సోడియం పేరుకోదు. ఇది ఒంట్లో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, జుట్టు రాలకుండా కాపాడుతుంది. శరీరంలో చేరిన అనేక రకాల సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఎనీమియాతో బాధ పడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. గృహచిట్కాల్లో ఇదిముందుంటుంది. కడుపునొప్పి, మలబద్ధకం, గుండెమంట, కడుపుబ్బరం లాంటి ఇబ్బందులను నివారిస్తుంది.

## ఎక్స్‌పైరీ తేదీ చూస్తున్నారా?



**మార్కెట్లో ఏ వస్తువు కొన్నా.. దానిపై తయారీ తేదీ, గడువు తేదీలు కచ్చితంగా రాసుంటాయి. అవి ఎప్పుడు తయారయ్యాయి? ఎంతకాలం వరకు వినియోగించడానికి సురక్షితం? అనే విషయాల్ని ఇవి తెలియజేస్తాయి.** అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్/ యూజ్ బై అని కూడా కొన్నిటి మీద రాసుంటుంది. చాలామంది ఇది, గడువు తేదీ ఒకటేనేమో అని పొరబడుతుంటారు. కానీ ఈ రెండింటికీ స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు. లేబుల్‌ని సునిశితంగా పరిశీలిస్తే ఆ తేడాను ఇట్టే పసిగట్టేయచ్చంటున్నారు. మరి, అదేంటో తెలుసుకుందాం..

**రెండాంటి మధ్య తేడా ఏంటంటే...** మార్కెట్లో కొనే ఉత్పత్తులపై తయారీ, గడువు తేదీలు ఉంటాయన్న విషయం తెలిసిందే! అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్‌ని కూడా ఆయా సంస్థలు లేబుల్‌పై పేర్కొంటాయి. కానీ ఇది, గడువు తేదీ ఒకటేనేమోనని అనుకుంటారు కొందరు. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ అంటే...** ఒక ఉత్పత్తిని ఎన్ని రోజుల తర్వాత అస్సలు వాడకూడదో తెలియజేసే కాల పరిమితి. ఆ తర్వాత దాని ప్రభావం తగ్గిపోవడమే కాదు.. అది హానికరం కూడా అని దీని అర్థం.

**అదే షెల్ఫ్ లైఫ్ విషయానికొస్తే..** ఉత్పత్తిని తెరిచిన తర్వాత.. దాని లేబుల్‌పై పొందుపరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా సరైన నాణ్యతా ప్రమాణాలతో దాన్ని నిల్వ చేయడం/భద్రపరచడం చేస్తే అది ఎంత కాలం సురక్షితంగా ఉంటుందని తెలియజేసే సూచిక ఇది. ఉదాహరణకు 12ఎం అని ఉంటే.. దానికి 12 నెలల షెల్ఫ్ లైఫ్ ఉందని అర్థం! సాధారణంగా దీన్ని ఉత్పత్తిపై 'యూజ్ బై' లేదా సెల్ బై అనే పదాలతో సూచిస్తారు.

షెల్ఫ్ లైఫ్ దాటినప్పుడు ఒకవేళ గడువు తేదీ మీరకపోయినా ఆయా ఉత్పత్తుల్ని వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఆహారం, మందులు, కాస్మెటిక్స్. వంటి ఉత్పత్తుల్ని ఉపయోగించే క్రమంలో ఈ రెండు తేదీల్ని దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు. తద్వారా ఆహారం, అందంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపచ్చంటున్నారు.

**నిల్వ చేయడమూ ముఖ్యమే!...** అయితే మార్కెట్లో కొన్ని ఉత్పత్తి ఏదైనా సరే.. వాటిపై పేర్కొన్న గడువు, షెల్ఫ్ లైఫ్ తేదీలకు అనుగుణంగా మన్నాలంటే దాన్ని నిల్వ చేసే లేదంటే భద్రపరిచే విషయంలో తగిన జాగ్రత్తలు



తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే వాటి నాణ్యత తగ్గిపోయే ఆస్కారం ఉందంటున్నారు ఇందులోసం ఆయా ఉత్పత్తులపై పేర్కొన్న లేబుల్స్‌ని సునిశితంగా పరిశీలించాలంటున్నారు. ఉదా: ఫ్రిజ్‌లో పెట్టే ఉత్పత్తుల్ని లేబుల్‌పై పేర్కొన్న ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడం ముఖ్యం అలాగే ఆహారం, మందుల్ని ఫ్రిజ్‌లో లేదంటే బయట ఉంచినా.. సరైన నిల్వ ప్రమాణాల్ని పాటించాలి.

## ఆరోగ్యానికి 'సూపర్ సిక్స్'

**ఆహారం ప్రపంచంలో అత్యున్నతమైనవిగా. సూపర్‌ఫుడ్స్‌కి పేరు. అసలు వీటిని ఎవరు, ఎప్పుడు ప్రచారంలోకి తెచ్చారో తెలియదు కానీ ఈ జాబితాలో చాలానే ఉన్నాయి. అకైబెర్రీ, అవకాడో, కాలే, మాచా వంటివి ఎక్కువగా ఆదరణ పొందుతున్నాయి. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలం. అయితే, అదే స్థాయిలో న్యూట్రియంట్లను నింపుకొన్ని దేశీయన సూపర్‌ఫుడ్స్ ఏంటో చూద్దాం.**



**సూపర్‌ఫుడ్స్..** ఈ మధ్యకాలంలో బాగా వినబడుతోన్న పదం. వీటిల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయనీ, దీర్ఘకాలిక వ్యాధుల్ని అదుపులో ఉంచుతాయనీ చెబుతున్నారు. అలాంటి వాటిల్లో ఎక్కువగా విదేశీ రకాలే కనిపిస్తున్నాయి కానీ, వాటికి దేశీయ ప్రత్యామ్నాయాలూ ఉన్నాయంటారు పోషక నిపుణులు.

**అకై బెర్రీ-ఉసరి..** చూడడానికి అచ్చం నల్లనద్రాక్షలా ఉండే అకై బెర్రీ, ఉసిరి రెండు ఒకే రకమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న శక్తివంతమైన సూపర్‌ఫుడ్‌లు. విటమిన్ సి నిల్వల్లో అకై బెర్రీని మించిన ప్రయోజకారి ఉసిరి. దీంతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పైగా ఉసిరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలూ నిండుగా ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధుల్నే కాదు.. కాలేయ ఆరోగ్యం, అధికబరువుని తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది.



**మాచా మునగ ...** మాచా అనేది నీడలో పెరిగే లేత తేయాకుని సంప్రదాయ పద్ధతుల్లో చేసే పొడి. తీపి, చేదు, వగరు కలగలిపిన రుచిలో ఉండే దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి సెల్ డ్యామేజీని నిరోధించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలోనూ కీలకంగా పనిచేస్తాయి. దీనికి భారతీయ ప్రత్యామ్నాయాన్ని మునగాకు అందిస్తుంది. ఇందులో కీలక విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో పాటు తోణ శక్తినిందించే గుణాలూ ఎక్కువే. అందుకే దీన్ని పోషకాల పవర్‌హౌస్ అని పిలుస్తారు.



**చియా సీడ్స్-సబ్జాగింజలు..** చియా గింజల్నే మెక్సికన్ సీడ్స్ అని కూడా అంటారు. వీటిల్లో ఫైబర్, ఒమేగా-3 సమృద్ధిగా ఉంటాయి. ఒంట్లో వ్యాధినిరోధకతను పెంచుతాయి. ఈ గింజలు జిగురుగా ఉండటం వల్ల వీటినెక్కువగా స్మూతీలు, సాధారణ పుడ్డింగ్‌లను చిక్కబరచడానికి వాడతారు. అయితే వీటి కంటే ఖరీదు తక్కువగా ఉండే సబ్జా గింజల్ని దేశీయ సూపర్‌ఫుడ్‌గా వినియోగించొచ్చని అంటున్నారు నిపుణులు. ఎక్కువ ప్రొటీన్, తక్కువ కెలోరీలు ఉన్న ఇవి ఒంట్లో వేడిని నియంత్రించడంతోపాటు అవసరమైన శక్తినీ ఇస్తాయి. ఈ గింజల్లో ఐరన్ ఫైబర్ పుష్కలంగా ఉండి జీర్ణవ్యవస్థ పనితీరునీ మెరుగుపరుస్తాయి.



**కాలే- పాలకూర ...** కాలే సూపర్ ఫుడ్ మాత్రమే కాదు. వంటకాలకు ప్రత్యేక రుచినీ అందిస్తుంది. దీనికి ప్రత్యామ్నాయం అదే విధమైన పోషకాలు, రుచితో ఊడిని ఇండియన్ సూపర్‌ఫుడ్ పాలకూర. విటమిన్ ఎ,సి,కెలతో పాటు ఇనుము, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. బచ్చలికూర కూడా కాలేకు గొప్ప ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అదే విధమైన ఆరోగ్య ప్రయోజనాలనూ, రుచినీ అందిస్తుంది.



**క్వినోవా- ముతక గోధుమ రవ్వ ...** ప్రోటీన్, ఫైబర్‌లు ఎక్కువ ఉండే క్వినోవాను తీసుకోవడం మంచిదే కానీ, దానికి ప్రత్యామ్నాయంగా ముతక గోధుమ రవ్వనూ వాడుకోవచ్చు. ఇందులో మెగ్నీషియం, ఐరన్, బి విటమిన్లతో పాటు ప్రోటీన్, ఫైబర్, పలు రకాల ఖనిజ లవణాు దండిగా ఉంటాయి. క్వినోవాలనే ముతక గోధుమ రవ్వ కూడా తొమిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలతో కూడిన పూర్తి ప్రోటీన్ ఆహారం. శాకాహారులు మంచి ఎంపిక.

## నేడు శ్రీ మద్భగవద్గీతా జయంతి ఉత్సవములు.

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక లైట్ పాలెం సెంటర్ లోని శ్రీ కైవల్య సత్సంగ్ ఎంపీఎస్ ధ్యాన మందిరము నందు గీతా జయంతి ఉత్సవాలు శ్రీ కైవల్య సత్సంగ్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ, జగద్గురు శ్రీ శ్రీ శ్రీ కైవల్య తీర్థ స్వాముల ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీ సోమవారం ఉదయము 9" గం నుండి 1 గం వరకు, సాయంత్రము 5 30 నుండి 8వరకు జరుగునని వారి శిష్య బృందం ఒక ప్రకటనలో తెలిపారు. గురువుగార్ల, బ్రహ్మశ్రీ, జగద్గురు శ్రీ జ్ఞానేశ్వరమ్మ వార్ల మరియు వారి శిష్య బృందముచే తాము గురువుల ద్వారా స్వీకరించిన భగవద్గీత అంతరార్థ జ్ఞానము పై ఉపన్యాసాలు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తముగా జయంతి ఉత్సవాలు జరుపుకొనే ఏకైక గ్రంథము శ్రీమద్భగవద్గీత అని ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు అందరూ పాల్గొనవచ్చున్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

బోగాడి హరిప్రసాద్ తండ్రి బోగాడి కేశవయ్య D.No.1/1, దాసరిపల్లె గ్రామము, దువ్వూరు మండలం, వైయస్సార్ కడప జిల్లా, ఏపీ. అను పేరు మీద గల పాసుపోర్ట్ నెం. R28077, దాసరిపల్లె నుండి దువ్వూరు దారిలో పోయినది దొరికినచో తెలుపగలరు.
సెల్ : 77320 16244.

# ప్రతిభా నమూనా పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాలకు కొలమానాలు





**పులివెందుల నవంబర్ 30 ప్రభాత వార్త :**
ప్రతిభా నమూనా పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాలకు కొలమానాలు అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి అన్నారు. వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సికె. వెంకటనాథరెడ్డి మార్గదర్శకత్వంలో పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అహోబిలపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్ఎంఎంఎస్ ప్రతిభా నమూనా పరీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పతో కలిసి మహానేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ బ్రోచర్‌ను ఆవిష్కరించి, ప్రతిభ నమూనా పరీక్ష ప్రశ్న పత్రాన్ని రిలీజ్ చేసి, పరీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంవి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ప్రతిభాపాటవాలు గల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, మట్టిలో మాణిక్యాలైన ఇటువంటి విద్యార్థుల ప్రతిభకు సానపెట్టి, సుశిక్షితులైన ఉపాధ్యాయులు సరైన రీతిలో తర్ఫీదునిస్తే, మన కడప జిల్లాకు చెందిన శ్రీచరణి లాంటి అత్యున్నత ప్రతిభావంతులు, అసాధారణ దీక్షాదక్షులు వెలుగులోకి వస్తారని, అందులో భాగంగా, దివంగత మహానేత వైయస్సార్ ఆశయాలైన విద్య, విలువలు, విశ్వసనీయత అనే పునాదులతో ఆవిర్భవించిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి జాతీయ ఉపకార ప్రతిభానమూనా పరీక్షలు నిర్వహించి, ప్రతిభకు పట్టం కట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అసోసియేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందించారు. ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి 15వేల రూపాయలు, లింగాల మండల విద్యాశాఖ అధికారి చందా విశ్వనాథరెడ్డి 2500, వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సింగారెడ్డి అమర్నాథ్ రెడ్డి 2500 ప్రతిభా నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఈ కార్యక్రమం హాజరైన పిల్ల లకు, ఉపాధ్యాయులకు గౌరవ కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి దాదాపు 750 మందికి భోజన సౌకర్యం కల్పించారు. జాతీయ ఉపకార వేతన ప్రతిభా నమూనా పరీక్షకు నియోజకవర్గంలోని వివిధ హైస్కూళ్లలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 524 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సీనియర్ ఉపాధ్యాయుడు గుజ్జుల కృష్ణారెడ్డి నేతృత్వంలో సాంకేతిక నిపుణుల బృందం మూల్యాంకనం నిర్వహించి విజేతలను ప్రకటించారు. పులివెందుల గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ఎస్. హిమశ్రీ మొదటి బహుమతి సాధించి 5వేల రూపాయలు, చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె హైస్కూల్ విద్యార్థులు జి. వరుణ్ తేజ్, జి. మైథిలి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి 3వేలు,2వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు పొందారు. మరో 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య, రామచంద్రారెడ్డి, అహోబిలపురం హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పిఆర్‌టియు, ఎస్‌టియు, ఏపీటీఎఫ్ తదితర సోదర సంఘాల నాయకులు, వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటనాథరెడ్డి, అమర్నాథరెడ్డి, సురేష్ రెడ్డి, రఘునాథరెడ్డి, జగన్, ప్రభాకర్ రెడ్డి వెంకటరెడ్డి, చలమారెడ్డి, మదార్, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ



**సుండుపల్లె, నవంబర్ 30,ప్రభాతవార్త :**
మానవతా టి సుండుపల్లి వారి నెలవారి సమావేశంలో ఈనెల 20వ తేదీన నిర్వహించిన క్విజ్ పోటీలో విజేతలైన వారు మొదటి బహుమతి రాయవరం వై పై ఆర్ ఉన్నత పాఠశాల 2000 రూపాయలు,రెండవ బహుమతి జడ్ పి హెచ్ ఎస్ తిమ్మసముద్రం తెలుగు ఉన్నత పాఠశాల, 1500 రూపాయలు మూడవ బహుమతి జడ్‌పిహెచ్ఎస్ తిమ్మసముద్రం ఉర్దూ ఉన్నత పాఠశాల వెయ్యి రూపాయలు దాత మహబూబ్ బాషా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ గంగిరెడ్డి, కన్వీనర్ కృష్ణంరాజు, కో కన్వీనర్ నాగేశ్వర, ప్రెసిడెంట్ లక్ష్మయ్య నాయుడు, సెక్రటరీ అము నాయక్, ఆర్థిక కార్యదర్శి నరసింహ, సీనియర్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, సుబ్రహ్మణ్యం, శంకర్ నాయక్, ఆరిపుల్ల ఇంకా దాదాపు 50 మంది పైన మానవతా సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈ నెలలో చేసిన కార్యక్రమాలు మరియు వచ్చే నెలలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

## ప్రతి కన్నీటి బొట్టును నిలువరించడమే లక్ష్యం

**లక్కిరెడ్డిపల్లి: నవంబర్ 30 , ప్రభాతవార్త**



ప్రతి కన్నీటి బొట్టును నిలువరించడమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని మానవతా మండల అధ్యక్షుడు తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని అనంతపురం గ్రామపంచాయతీ వడ్డేపల్లిలో మానవత నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, చైర్మన్ బాల సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచితంగా బాడీ ఫ్రీజర్లు, శాంతి రథాలు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, విద్యార్థులకు నైతిక విలువలు పైన అవగాహన సదస్సులు, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం లాంటి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను మానవతా స్వచ్ఛంద సంస్థ అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శివయ్య, కోశాధికారి రవిశంకర్, ఉపాధ్యక్షుడు పకీరయ్య, డైరెక్టర్ రామాంజనేయులు జనార్ధన, నరహరి, మల్లికార్జున, గంగాధర, రామ్మోహన, మునాకర, హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిప్పన రత్నయ్య మృతి బాధాకరం

**రైల్వే కోడూరు నవంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని రెడ్డివారిపల్లి దళిత క్రైస్తవ నాయకులు తిప్పన రత్నయ్య (90) ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని వైయస్ ఎంపీపీ వైసీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం రెడ్డివారిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మేనమామ తిప్పన రత్నయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న రామిరెడ్డి ధ్వజారెడ్డి హుటాహుటిన రెడ్డివారి పల్లి గ్రామానికి వచ్చి మృతుని కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రత్నయ్యకుమారుడు ఆర్టీసీ చెకింగ్ ఆఫీసర్ స్వామి దాస్, పాస్టర్ ఇమ్మానియేల్ బాబు, కోడూరు ఎస్సీ ఏ ఎల్ సి చైర్మన్ భాను, ప్రకాష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పాత నేరస్థులకు ఎస్ఐ కౌన్సిలింగ్

**తంబళ్లపల్లె నవంబర్ 30 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలం లోని పాత నేరస్తులకు ఆదివారం ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఉదయం ఆయన మండలంలోని రౌడీషీటర్లు, డేకాయిట్లు, సస్పెక్ట్ లను పోలీస్ స్టేషన్కు పిలిపించి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భవిష్యత్తులోఎలాంటి నేరాలకు పాల్పడరాదని, పాత నేరస్తులు అందుబాటులో ఉండాలని ఎక్కడైనా నేరాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం

**ప్రొద్దుటూరు, నవంబర్ 30, ప్రభాతవార్త**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజాభిప్రాయాన్ని త్వరలో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం తన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రొద్దుటూరులో లక్ష సంతకాల సేకరణ చేశామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు మార్చుకోవాలని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారీ స్థాయిలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని, ప్రజల స్పందన నేపథ్యంలో లక్ష సంతకాలు సేకరించామని తెలిపారు. త్వరలోనే ఈ సంతకాలను జిల్లా కేంద్రానికి పంపనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు మండల వైసీపీ అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, రాజుపాలెం మండల వైసీపీ అధ్యక్షులు బానా కొండారెడ్డి, పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షులు వెలవలి శేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు శౌరి సుభాష్ రెడ్డి, జాకీర్ ఖాన్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్. మున్నూర్ ఇలాహి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములు ఘన స్వాగతం

**పులివెందుల నవంబర్ 30 ప్రభాతవార్త :**



తెలంగాణలోని గద్వాల్ జిల్లాలోని జోగులాంబను దర్శించుకుని అక్కడి నుంచి శబరిమలైకి పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములకు ఆదివారం పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామానికి పాదయాత్ర చేరడంతో నలగొండవారి పల్లె స్థానిక గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. లింగాల మండలం అమ్మకు పల్లె గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ రెడ్డి చంద్ర స్వాముల ఆధ్వర్యంలో శబరిమలై కు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర నల్గొంవారిపల్లెకు చేరడంతో అయ్యప్ప స్వాములుతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వాములకు పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు. శబరిమలకు పాద యాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాముల బృందం సురక్షితంగా శబరిమ లై చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకోవాలని అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు స్వామియే శరణమయ్యప్ప స్వామి వారిని కోరుకున్నారు.

## దిత్వా తుఫాన్ పాఠశాలలకు సెలవు

**తంబళ్లపల్లె నవంబర్ 30 ప్రభాతవార్త ః**
అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ద్విత్వ తుఫాను కారణంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు ఎంఈఓ త్యాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వర్షాల కారణంగా విద్యుత్తు పట్ల జాగ్రత్తలు పాటించాలని, పిల్లలు ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, కాలువలు, నీటి పరివాహక ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, తడిసిన మరియు పాడుపడిన గోడల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రుల ద్వారా సందేశం పంపాలని సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

## మావోయిస్టుల బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :**


మాట్లాడుతున్న దృశ్యం

మావోయిస్టుల బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల మీద కక్షసాదింపు చర్యకు పాల్పడుతున్నారు. ప్రజా జీవితంలో లొంగిపోతున్న వారిని ఎన్‌కౌంటర్ల పేరుతో చంపడం సరికాదన్నారు. మావోయిస్టుల కూడా ఆయుదాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వీరులను గౌరవించడం లేదన్నారు. శాంతిచర్చలకు మావోయిస్టులు సిద్దంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపకుడా అణిచివేస్తొందన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై కేంద్రం దాడిచేస్తొందన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడితే జైలుకు పంపుతున్నారని ఆయన మండిపడ్డారు.

## సిద్ధవటంలో విలీనంపై సంతకాల సేకరణ

**సిద్ధవటం నవంబర్30 ప్రభాతవార్త**
మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనంపై ప్రజా అభిప్రాయ సంతకాల సేకరణ ఊపొందుకుంది మండల కేంద్రమైన సిద్ధవటం లో ఆదివారం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం గెజిట్ నోటిఫికేషన్‌పై వ్యతిరేకత సంతకాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేత మల్లు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలినంపై ప్రజా అభిప్రాయ సంతకాల సేకరణలో భాగంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యతిరేకించారని కడపకు దరిదాపుల్లో ఉన్న మన మండలాన్ని ఎడారి జిల్లా రాయచోటిలో విలీనంపై స్వచ్ఛందంగా ప్రజలుముందుకొచ్చి అన్నమయ్య జిల్లా వద్దు, కడప జిల్లా ముద్దు అంటూ సంతకాలు చేస్తున్నారని సిద్ధవటం పెన్నా నది నుండి కడప నివాస ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న మన పుణ్య గడ్డని 85 కిలోమీటర్లు దూరంలో ఉన్న రాయచోటిలో విలీనంపై ప్రజల అభిప్రాయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు, మైనారిటీ నేత షేక్ గౌష్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిశీలించి సిద్ధవటం మండలాన్ని కడప జిల్లాలో విలీనం చేయాలని సిద్ధవటం మండలం లింగంపల్లి పెన్నా నది నుండి కడప ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నామని సిద్ధవటం మండలం విలీనంపై అధికారులు పరిశీలించి న్యాయం చేయాలన్నారు.



## సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు

**తంబళ్లపల్లె నవంబర్ 30 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం లో రబీ పంటకు గాను 330 బస్తాల కే సిక్స్ రకం సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు వచ్చినట్లు గ్రామ వ్యవసాయ అధికారులు సురేష్, రెడ్డి శేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవో రమణ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని వ్యవసాయ బోర్లు, ప్రాజెక్ట్ ఆయకట్టు లోని పాస్ బుక్ లు ఉన్న రైతులకు విత్తన కాయలు త్వరలో పంపిణీ చేపడతామని చెప్పారు. రబీలో ఆరుతడి పంటల సాగు చేసే రైతులు సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం మంగళవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి మహేష్ పిలుపు

**మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ మదనపల్లె నియోజకవర్గ కార్యవర్గ సమావేశం దేవా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి టి.క్రిష్ణప్పలు హాజరై మాట్లాడారు. సిపిఐ భారత గడ్డపై ఉద్భవించి వందేళ్ళు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ రైతాంగ సమస్యలు, కార్మిక సమస్యల, విద్యార్థి,యువజన,ఉద్యోగ సమస్యలపై వందేళ్ళుగా రాజీలేని పోరాటాలు చేస్తొందన్నారు. శతజయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని కమ్మంలో నడిపిస్తున్నామని 29 రాష్ట్రాల నుంచి ప్రజలు వస్తున్నారన్నారు. డిసెంబర్ 10న రైతు వ్యతిరేక ఉద్యమాలకు నిరసనగా సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్‌రెడ్డి, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మురళి, రైతులు పాల్గొన్నారు.

## ఆయూష్ వైద్యవిధానంతో ప్రజలకు మెరుగైన సేవలు

### బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి

**మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పిపిపి విధానంతో చేపడుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఆయూష్ వైద్యాన్ని తీసుకొచ్చి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం శుభపరిణామం అంటూ బిజెపి జాతీయనాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం సొసైటి కాలనీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆయూష్ వైద్యవిధానాన్ని క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంటు యాక్టు కింద తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పిపిపి వైద్య కళాశాలల భూముల్లో వాణిజ్య కార్యక్రమాలు నిషేదించడం జరిగిందన్నారు. పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు, అనుబంధ ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆదీనంలో ఉండేటట్లు చేయడం పట్ల 70శాతం పడకలు పేదవారికి కేటాయించడం, పూర్తిగా ఉచితంగా అవుట్ పేషెంట్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రంగంలో పూర్తిగా విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చి మదనపల్లె వైద్య కళాశాల మీద ప్రత్యేక దృష్టి నిలిపిన మంత్రికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలపాలన్నారు. ఆయుర్వేద, యోగ, యూనాని, సిద్ద, హోమియోపతి ప్రైవేటు ఆసుపత్రులు తగు రిజిస్ట్రేషన్లు పొంది నియంత్రణలోకి రావాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ ప్రాక్టిషనరల్ రాష్ట్ర ఉపాద్యక్షులు డాక్టర్ అజంతుల్లాఖాన్, విజయభారతిస్కూల్ డాక్టర్ సేతు, బిజెపి జిల్లా నాయకులు బర్నేపల్లి రవికుమార్, ఆకుల క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

## సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుల పరిశీలన

**మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :**



పట్టణ పరిధిలో ఉన్న సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులు, అమృత్ పథకం కింద మంజూరైన ట్యాంకులను పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్‌రావు, చీఫ్ ఇంజనీర్ సుధాకర్‌లు పరిశీలించారు. ఆదివారం వారు వేంపల్లి వాటర్ వర్క్స్, చిప్పిలి ట్యాంకు పనులను మున్సిపల్ కమీషనర్ ప్రమీలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వాటర్ ట్యాంకులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. మదనపల్లెలో శాశ్వత నీటి ఎద్దడి నివారణ కోసమే ప్రభుత్వం ఈ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ట్యాంకుల పనులన్నీ నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకొంటామన్నారు. త్వరలోనే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు కూడా హంద్రీ-నీవా కాలువ ద్వారా క్రిష్ణాజలాలను నింపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట పబ్లిక్‌హెల్త్ డిప్యూటి చీఫ్ ఇంజనీర్ బ్రహ్మాజి, సూపరిండెంట్ ఇంజనీరు రామ్మోహన్‌రెడ్డి, డిప్యూటి సూపరింటెంట్ సుబ్బరాయుడు, కమీషనర్ ప్రమీల, డిఈ శ్రావణి, ఏఈ రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంధమహోత్సవం

**సిద్దవటం నవంబర్ 30 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన సిద్దవటం బేల్దారివీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ హాజరత్ ఖాదర్ ఔలియావలీ దర్గాలో ఆదివారం రాత్రి గంధమహోత్సవం ఘనంగా జరిగింది. సయ్యద్ అహమ్మద్ గయాజ్ ఇంటి వద్ద నుంచి ఫకీర్ల మేళతాళాలతో గంధం ఖాదర్ ఔలియావలీ దర్గా కు చేరింది. దర్గాలో ఫాతేహా నిర్వహించిన అనంతరం గంధాన్ని అర్పించారు. అలాగే పూల చాదినీ ని అలంకరించి గంధం ఖాదర్ ఔలియావలీ జెండాతో పాటుగా పురవీధి గుండా కడప బద్వేలు ప్రధాన రహదారి గుండా శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభహాని దర్గాకు చేరింది. అక్కడ ఫాతేహా ను నిర్వహించిన అనంతరం గంధం తో పాటుగా జెండాను ఖాదర్ ఔలియావలీ దర్గాలో ప్రతిష్టించారు. గంధమహోత్సవం సందర్బంగా ఫకీర్లు నిర్వహించిన విన్యాసాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆయూబ్ అన్సారి, సయ్యద్ హిదాయతుల్లా, షేక్ మస్తాన్, షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన విద్యను అభ్యసించాలి

**ముద్దనూరు,నవంబర్ 30 ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఎన్ఎంఎంఎస్ గ్రాండ్ టెస్ట్ పరీక్షలను తెలుగు ఉపాధ్యాయులు అన్వర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షలో మండల పరిధిలోని 69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు మండల ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. బాలుర పాఠశాలకు చెందిన ఎస్ ముబీనా ప్రథమ స్థానం, ద్వితీయ బహుమతి వి తనుశ్రీ, తృతీయ బహుమతులను ఇరువురు విద్యార్థులు ఎన్ గీతా, పి రాధాకృష్ణ ఇరువురి విద్యార్థులు ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి రవిశంకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలు

**పులివెందుల నవంబర్ 30 ప్రభాత వార్త :**




ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రయాణి కులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఆ ర్టిసి ఎక్జిక్యూ టివ్ డైరెక్టర్ చంగల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పులివెందుల డిపోను అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఆర్టీసీ బస్సులను కండిషన్లో ఉంచాలన్నారు దూర ప్రాంతాలకు ఆర్టీసీ ప్రయాణం చాలా సురక్షితమైనదని బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆగిపోకుండా కండిషన్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని బస్టాండు గ్యారేజ్ పరిసర ప్రాం తాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పల్లె వెలుగు బస్సులను ప్రయా ణికులు ఎక్కడ ఆపమన్న అక్కడ ఆపాలన్నారు. కొందరు అద్దె బస్సుల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు వేగంగా నడుపు తున్నారని వీటివల్ల సమస్యలు తలెత్తుతు న్నాయని అధికారులు ఈ సమస్యలు పునరావృతం కాకుండా వారిపై కూడా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాపై సాధనకమిటీ సభ్యులు సంబరాలు

### సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :**


సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే

మదనపల్లెను జిల్లాగా ప్రకటనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. దీంతో గత నాలుగు రోజులుగా నియోజకవర్గంలో కూటమిపార్టీల నాయకులు సంబరాలు జరుపుకోవడం జరుగుతోంది. ఈ నేపధ్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీక్రిష్ణ కళ్యాణ మండపంలో జిల్లా సాధన సమితి కమిటీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరిపారు. ఈ విజయోత్సవం సంబరాలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా హాజరై జిల్లా సాధన కమిటీ సభ్యులందరిని ఘనంగా శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కోసం సాధన కమిటీ సభ్యులు చేసిన పోరాటాలు కూడా అమోఘమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం మదనపల్లెను జిల్లా చేయడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం మదనపల్లె ప్రజలను అన్ని విధాల మోసం చేసిందన్నారు. దేశంలోనే అతిపెద్ద రెవెన్యూ డివిజన్‌గా ఉన్న మదనపల్లెను గుర్తించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. శ్రీక్రిష్ణ థియోటర్, శ్రీ క్రిష్ణా కళ్యాణమండపం అధినేత శశిధర్‌నాయుడు ఆధ్వర్యంలో జిల్లా సాధన కమిటీ సభ్యులను సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, ఛైర్మెన్ జంగాల శివరామ్, నవీన్‌చౌదరి, జిల్లా సాధన కమిటి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్, కమిటి సభ్యులు నరేంద్రమాదిగ, శ్రీచందు, డాక్టర్ సేతు, డాక్టర్ గురుప్రసాద్‌నాయుడు, యమలా సుదర్శనం, మునిరత్నం, టి.క్రిష్ణప్ప, పోర్దు లలితమ్మ, కౌన్సిలర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షల నిర్వహణ

**పెద్దమండెం నవంబర్ 30 ప్రభాతవార్త**




మండలంలోని కలుచర్ల తెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా ఎన్ఎంఎంఎస్ పరీక్షలు నిర్వహించారు. ఈ పాఠశాలలో మండలంలోని ఆరు పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో అధిక మార్కులు సాధించిన వారు కల్చర్ల హై స్కూల్ చెందిన మొదటి మొదటి స్థానంలో షఫియా రెండవ స్థానంలో ఇందు శ్రీ మూడవ స్థానం పెద్దమండెం మోడల్ స్కూల్ కు చెందిన లాస్య వీరికి జీవీఎస్ఎస్ సమస్త బహుమతులు అందజేశారు అలాగే పరీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి బబ్లింగ్ పెన్నులను బహూకరించినట్లు పాఠశాల హెచ్ఎం మీనా నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్ మదన్మోహన్‌రెడ్డి రెడ్డి శేఖర్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హామీల అమలుకు కట్టుబడాలి

**పీలేరు నవంబర్ 30 ప్రభాతవార్త:**




కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడకపోతే ఉపాధ్యాయులను కూడగట్టి పోరాటాలకు సన్నద్ధమవుతామని అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ తెలిపారు. ఆదివారం స్థానిక తిరుపతి రోడ్డులో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) పీలేరు డివిజన్ కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి రాజీలేని పోరాటం చేసే సంఘం యుటిఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలు నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తామని పదేపదే ప్రకటనలు చేస్తూ, మరోపక్క ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడం తగదన్నారు. అన్నమయ్య జిల్లా కోశాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అవసరమైన మెడికల్ బిల్లులు, ఇన్ కంటాక్స్ షెడ్యూల్, ఆన్లైన్ బిల్స్ మొదలైనవి ఉచితంగా చేసి ఇవ్వగలమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అక్రం బాష, బాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, విజయకుమార్, పీలేరు డివిజన్ నాయకులు వెంకటరమణ, డివి రెడ్డి, ఉదయ్ కిరణ్, ప్రభాకర్, సుధాకర్, వివిధ మండలాల ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుండుపల్లి, వీరబల్లి మండలాలను రాయచోటి రెవెన్యూ డివిజన్‌లో కలపాలి

**సుండుపల్లె, నవంబర్ 30,ప్రభాతవార్త :**
అన్నమయ్య జిల్లాలోని సుండుపల్లె, వీరబల్లి మండలాలను దూరంగా అనుకూలంగా లేని రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో నుంచి తొలగించి, రాయచోటి రెవెన్యూ డివిజన్ పరిధిలోకి కలపాలని, ప్రజా మొరను ప్రభుత్వం పునరాలోచించి సహృదయంతో న్యాయం చేయాలని సుండుపల్లె అఖిల పక్ష కమిటీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ,పార్లమెంటు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను కూడా దృష్టిలో పెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుండుపల్లి నుండి రాజంపేటకు దాదాపు 55 కిలో మీటర్లు దూరం ప్రయాణంతో పాటు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం, రెండు ఘాట్ రోడ్ల మధ్య అడవి మార్గాన రాకపోకలకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా వున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సుండుపల్లి నుండి రాయచోటికి కేవలం 23 కిలో మీటర్ల దూరం 25 నిముషాల ప్రయాణ సమయం సరిపోతుందని,అన్ని వేళలా అందుబాటులో రవాణా సౌకర్యం వుండడం,విద్యా పరంగా, విద్యా సంస్థలు రాయచోటిలో వుండటం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉండి, అత్యాధునికమైన వైద్య సేవలు రాయచోటిలో వుండడం,రైతులు పండించుకొన్న పంటల్ని విక్రయించుకోవడానికి రాయచోటి మార్కెట్ యార్డ్ వుంది అన్నారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కుల సంఘాలు, విలేఖరులు, గ్రామ పెద్దలు, వ్యక్తులు, వ్యాపారస్థులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, యువత, అన్ని వర్గాల ప్రజలు, మండల అభివృద్ధి కోరే ప్రతి వ్యక్తి ఉద్యమించి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి లక్ష్యాన్ని సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మండల వాసులు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఓ

ఒంటిమిట్ట నవంబరు.30 ప్రభాతవార్త

దిత్వా తుఫాను ప్రభావంతో ఒంటిమిట్ట మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంగా మండల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆదివారం ఎంపీడీవో సుజాత అన్నారు. ఈ సందర్భంగా ఆమె తమ సిబ్బందితో మండలంలోని పర్యవేక్షించడం జరిగింది. దిత్వా తుఫాను నేపథ్యంలో మండలంలోని, పెన్నపేరూరు, నరసన్నగారిపల్లె, గంగ పేరూరు, చిన్న కొత్తపల్లి, రాజుగుడిపల్లి గ్రామాల్లో ఆమె పరిశీలించారు. తుఫాను కారణంగా పడుతున్న వర్షాలకు మండల ప్రజలు భయపడవద్దని జాగ్రత్త వహించాలన్నారు. అవసరమైతే తప్ప ఇంటిలో నుంచి బయటికి రావద్దన్నారు, చెట్లవద్ద, కరెంటు స్తంభాల వద్ద, కరెంటు మోటార్ల వద్ద, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, కుంటల వద్ద, కాలువల వద్ద చెరువుల వద్దకు అసలు వెళ్ళకూడదని రైతన్నలు వర్షాలు తగ్గేంత వరకు పొలాలకు వెళ్ళవద్దని తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైతే గ్రామస్తుల సహాయ సహకారాలను తీసుకోవాలన్నారు. వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను ఉంటే ఇళ్లను గుర్తించి అందులో ఉండే ప్రజలను సురక్షిత గృహాల్లోకి తరలించాలన్నారు. సంబంధిత సిబ్బంది గ్రామాల్లోనే ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అందుబాటులో ఉండాలన్నారు. డ్రైనేజ్ సక్రమంగా లేని ప్రాంతాల్లో సత్వరమే మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆమె ఆదేశించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను గుర్తుపెట్టుకుని సచివాలయ సిబ్బంది ద్వారాలో, వీఆర్వో, వీఆర్ఏల ద్వారా పరిష్కరించాలని తెలియజేసింది. చిన్న కొత్తపల్లె వద్ద ఉన్న గంగుల చెరువును ఆమె తమ సిబ్బందితో, గ్రామస్తులతో ప్రత్యేకంగా పరిశీలించారు.



నీటిమట్టం, గట్టు బలం, బండపై ఏర్పడిన నీటి ప్రవాహాన్ని పరిశీలించడం జరిగింది. తుఫాను ప్రభావంతో వచ్చే ఈదర గాలులు, వరి పనిపిని ప్రభావిత చేస్తుందని జాగ్రత్తగా ఉండాలని వేడివేడి పదార్థాలను భుజించాలని, గోరు వెచ్చని నీరు తాగాలని, విష పురుగుల వల్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చలి గాలుల నుండి ముసలి జీవులను రక్షించుకునేందుకు గదుల్లో ఉండాలని తెలిపింది. తుఫాను కంటే ఆ తర్వాత వచ్చే చలిగాలుల వల్లే మనుషులకు చాలా ఇబ్బందులు వస్తాయని జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వ సిబ్బందిని ప్రజలు వినియోగించుకునేందుకు తక్షణ సహాయక మొబైల్ నెంబర్లను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, గంగు చెరువు చైర్మన్ కే .వెంకటరమణ, గ్రామస్తులు కొత్తపల్లె, బొల్లిబి రాయుడు, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, కొండయ్య, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుకట్టు రైతులందరికి నీరివ్వడమే లక్ష్యం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



రైతన్న మీ కోసంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :

చెరువుల నీరు వృధాకాకుండా ఆయుకట్ట రైతులందరికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం రూరల్ మండలంలోని వేంపల్లి చెరువు సంవృద్ధిగా నిండడంతోపూజలు చేసి చెరువు నీరును కాలువల ద్వారా సాగునీటి రైతులకు నీరు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో చెరువులన్నీ సంవృద్ధిగా నిండాయని చెరువునీరు వృధా కాకుండా కింద చెరువులకు మొరవ ద్వారా మళ్ళించాలన్నారు. పట్టణంలో శాశ్వత నీటి ఎద్దడి నివారణకు కూడా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు హంద్రీనీవా జలాలు మళ్ళించడం జరుగుతుందన్నారు. అనంతరం వేంపల్లిలో జరుగుతున్న రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ ద్వారా ఇప్పటి వరకు రెండు విడతలుగా రూ.14వేలు అందజేయడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ తాజ్‌మస్రూన్, ఏఓ నవీన్‌కుమార్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్టియన్ మైనార్టీలు జేసిఎం చర్చి పెద్దలు భక్తవత్సలం, గోవింద ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

## పంటల బీమాపై రైతుల్లో అవగాహన పెంచాలి

కడప, నవంబర్ 30 ప్రభాతవార్త :

అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా పై బ్యాంకర్ల, వ్యవసాయ శాఖాధికారులు జిల్లా రైతుల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుభారత ప్రభుత్వం 2025 డిసెంబర్ 1 నుండి 7 వరకు 10వ పంట బీమా వారోత్సవాన్ని మరియు 202526 రబీ కోసం నెల రోజుల పాటు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీని ప్రకారం, మన జిల్లాలో పంటల బీమా పైన విస్తృతమైన అవగాహన మరియు రైతుల నమోదుపై బ్యాంకులు, బీమా కంపెనీలు, సిఎస్‌సిలు మరియు వ్యవసాయ ఫీల్డ్ ఫంక్షనరీలతో సహా వాటాదారుల చురుకైన భాగస్వామ్యంతో ఈ ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. రబీ, 202526 సీజన్లో నువ్వుల పంటకు 180రూ, వేరుశనగ కు 480 రూ, పెసలకు270రూ, జొన్నలకు315రూ, మినుములకు 285 రూ, వరికి 630రూ, ప్రొద్దుతిరుగుడుకి 300రూ, బుడ్డ శనగ కి 480 రూ, ఒక ఎకరానికి ప్రీమియం రైతులు చెల్లించవలసి ఉంటుందన్నారు. బ్యాంకులో ఋణం తీసుకోని రైతులు వారి సమీపంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ లో వారి యొక్క ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన పత్రాన్ని (ఆన్లైన్ ), బ్యాంక్ అకౌంట్ వివరాలు సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. పైన తెలిపిన పంటలకు బీమా చేసుకోవడానికి చివరి తేదీ డిసెంబర్ 15 వరకు మాత్రమే. కావున రైతుసోదరులు వెంటనే పంటల బీమా కొరకు నమోదు చేసుకోవలని ఆయన కోరారు.

## ఘనంగా అనంతపురం గంగమ్మకు పూజలు

లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసి యున్న గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అన్ని ఏర్పాట్లు చేశారు అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో క్యు లైన్లన్నీ కిక్కిరిసి పోయాయి ఆలయ ప్రాంగణమంతా భక్తులు కిక్కిరిసింది చెల్లు వంశీయులు గంగన్న కుమారులు గంగా ఆంజనేయులు వచ్చిన భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, నాగేశ్వరమ్మ, మార్కండేయ, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టరేట్ ప్రదానం

కడప, నవంబర్ 30, ప్రభాతవార్త



హిందూస్తాన్ విశ్వవిద్యాలయం, చెన్నై కంప్యూటర్ సైన్స్ విభాగంలో స్థానిక కెఎస్ఆర్ఎం కాలేజ్ కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ. ప్రియాంక, ఆప్టిమైజ్ వెహికిల్ డిటెక్షన్ ఎన్ డైనమిక్ ట్రాఫిక్ ఎన్విరాన్మెంట్ యూజింగ్ హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ అప్రోచ్" అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. గోపాల కృష్ణన్, హిందూస్తాన్ విశ్వవిద్యాల్నయ పర్యవేక్షణలో ఈ పరిశోధన చేశారు. కె ఎస్ ఆర్ఎం కాలేజ్ సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ వి లోకేశ్వర్ రెడ్డి గైడెన్స్‌తో ఈ పరిశోధన త్వరితగతిన పూర్తి అయ్యింది అని తెలిపారు. తాను డాక్టరేట్ పొందడానికి సహకరించిన తల్లితండ్రులకు,శ్రేయోభిలాషులకు మరియు ప్రొఫెసర్లు, గైడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కెయస్ఆర్ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీఎన్‌ప్రసాద్, సీఎస్ ఈ విభాగాధిపతి రామ్ ప్రకాష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పీ.హెచ్.డీ పట్టా పొందిన డాక్టర్ ప్రియాంకను పలువురు అధ్యాపకులు, అధికారులు, అభినందించారు.

## అయ్యప్ప స్వామికి వెండి గొడుగు బహుకరణ



అయ్యప్ప స్వామికి అందిస్తున్న వెండి గొడుగుతో దాతలు

పులివెందుల నవంబర్ 30 ప్రభాత వార్త :

స్థానిక శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో వెలసిన శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం సోమవారం జరగనుంది. ఇందులో భాగంగా అయ్యప్ప స్వామికి మేడ ఈశ్వరయ్య, సరస్వతమ్మ దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో మూడు కిలోల వెండి గొడుగును చేయించారు. ఆదివారము ఉదయము మెడ ఈశ్వరయ్య ఇంటి వద్ద నుండి మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో గురుస్వామి సుబ్బారెడ్డి, శివారెడ్డి, ఆలయ అర్చకులు రుద్రమూర్తిలు గ్రామోత్సవముగా మెయిన్ బజార్, పాత బస్టాండ్, అమ్మవారి శాల వీధి, గుంతపజారు మీదుగా శ్రీ మిట్ట మల్లిక స్వామి ఆలయానికి వెండి గొడుగును తీసుకువచ్చారు. దీని విలువ దాదాపు 4.5 లక్షలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది,ఆసుపత్రుల రక్షణ చట్టాన్ని కఠినం చేయాలి



ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ ఎస్.బాలరాజు

రాజంపేట,నవంబర్30 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైద్య సిబ్బంది,ఆసుపత్రుల రక్షణ చట్టాన్ని కఠినం చేయాలని, ఆసుపత్రుల అనుమతులకు సింగిల్ విండో విధానం అమలు పరచాలని ఐ.ఏమ్.ఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగరాజు బాలరాజు కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులు డాక్టర్ బాలరాజు ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విజయవాడ ఐ.ఎమ్.ఎ.రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐ.ఏమ్.ఎ.అంటే ప్రైవేట్ వైద్యుల సంఘం అనే అపోహ పడుతుంటారని, కానీ తమ సంఘం సభ్యులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ బాలరాజుతోపాటు తక్షణ మాజీ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ తుమ్మల కార్తీక్, ఉపాధ్యక్షులు డాక్టర్ మధుసూదన శర్మ, డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ఐఎంఏ సభ్యుల సంక్షేమ పథకం కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ జాలాది మణిబాబు, ఐఎంఏ విజయవాడ నగర అధ్యక్షులు డాక్టర్ బి.హనుమంతయ్య పాల్గొన్నారు.

## పెరిగిన టమోటా ధరలు

గుర్రంకొండ, నవంబర్ 30, ప్రభాతవార్త



స్థానిక టమోటా మార్కెట్‌యార్డులో ఆదివారం టమోటా ధరలు పెరగడంతో కిలోరూ. 800లకు చేరింది. గత మూడు రోజులుగా ధరలు పతనం కావడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు టమోటా తోటలు చాలా వరకూ దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరంలో వేలాది మంది రైతులు నష్టాలను చవిచూశారు. అన్ని రాష్ట్రాలలో కూడా వరదలు వచ్చినా టమోటా పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక విలవిలలాడుతున్నారు. ఎంత మంది రైతులకు నష్టాలు వచ్చినా తిరిగి మళ్ళీ టమోటా పంటనే వేస్తుండడం గమనార్హం. కొంత మంది ప్రత్యామ్నాయ పంటలువైపు మొగ్గ చూపినా ఎక్కువ మంది రైతులు టమోటా వైపే చూస్తున్నారు. రైతులు పండించే పంటకు ప్రభుత్వం భీమా సౌకర్యాన్ని కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## ఆధునిక యుగకర్త గురజాడ



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30 ప్రభాత వార్త

స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం గురజాడ అప్పారావు 109వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి గురజాడ చిత్రపటానికి కుసుమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ హేతువాది అయిన గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సంఘసంస్కరణకు పూనుకున్నారని ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం, తానే కూర్చుకున్న ముత్యాల సరాలు ఛందస్సులో రాసిన కన్యక, లవణరాజు కల, పూర్ణమ్మ, దేశభక్తి గేయ రచన, దిద్దుబాటు కథానిక ప్రజలను ఎంతో ఆలోచింపజేశాయన్నారు. నీలగిరి పాటల ద్వారా గురజాడ ప్రకృతి ప్రేమికుడని కూడా తెలుస్తున్నదని, కొత్త పాతల మేలు కలయికతో గురజాడ నవ్య సాహిత్యానికి బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు పంచగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయ నాయకులు సుబ్బారెడ్డి, ఆంజనేయులు, షేక్షావల్లి, కేరోజి, డాక్టర్ అబ్దుల్ కలాం భవన నిర్మాణం కార్మిక సంఘం కార్యదర్శి పద్మా వీరన పాల్గొన్నారు.

## చిన్న చిన్న విషయాలకు ఘర్షణలు పడొద్దు



తొండూరు నవంబర్ 30 ప్రభాతవార్త:

మండలంలోని మల్లెల గ్రామంలో పులివెందుల రూరల్ సీఐ రమణ, ఎస్ఐ ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హోంగార్డులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పలు విషయాలను వారితో పంచుకున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అవగాహన సదస్సు



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

మూవ్ మెంట్ ఫర్ పీస్ జస్టిస్ ఆధ్వర్యంలో స్థానిక జిన్నా రోడ్డులోని ఎంపీజే ఆఫీస్ నందు భారత రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పాల్గొన్నారు. రాయలసీమ ఇన్చార్జి ఎండి అయూబ్ ఖాన్,జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులు, ఆదేశక సూత్రాలు సమానత్వపు, స్వేచ్ఛ స్వాతంత్ర్యపు, దోపిడిని నివారించే, మత స్వాతంత్ర్యపు, విద్యా సాంస్కృతిక, రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు.ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలి న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఉండాలన్నారు. చివర్లో సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి రఫీ, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్,ఫర్హాన్,రవి, పూల్లారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ జనసేన కన్వీనర్ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



సుండుపల్లె, నవంబర్ 30,ప్రభాతవార్త :

కువైట్ దేశం ఫరవానియా నౌషాద్ హోటల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రియ శిష్యుడు గల్ఫ్ జనసేన జాతీయకన్వీనర్ అయిన కంచన.శ్రీకాంత్ జన్మదిన వేడుకలను కువైట్ లో ఉన్న జనసైనికులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కువైట్ లో ఉన్న ప్రవాసాంధ్రులు కులమతాలకు పార్టీలకు అతీతంగా అందరూ పెద్ద ఎత్తున పాల్గొని వారు ఎంతగానో అభిమానించే సౌమ్యుడు మృదుస్వభావి స్నేహశీలి సేవా గుణం కలిగిన వ్యక్తి అందర్నీ ఆప్యాయంగా పలకరించే తమ అభిమాన నాయకుడు అయిన గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ అయిన కంచన శ్రీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం అతిథుల సమక్షంలో భారీ కేకు కట్ చేసి,వచ్చిన అతిథులకు సన్మానాలతో పాటు మంచి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కంచన శ్రీకాంత్ మిత్ర బృందం సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్నసుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్ (ఎన్ఆర్ఐ టీడీపీ)వారి మిత్ర బృందం సభ్యులు రషీదా,సాయి బాబా,నగేష్,బలరాం, జిలాన్, సదాశివ,అర్షద్,టీడీపీ పాల ఏకిరి అధ్యక్షుడు శ్రీహరి నాయుడు, మూర్తి, జాబెర్త, రాజు, శివ, జలీల్ దితర ప్రముఖులు హాజరయ్యారు.

## రాయలసీమ అభివృద్ధికోసం రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

కడప కార్పొరేషన్ నవంబర్ 30 ప్రభాతవార్త:

రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం మంగళవారం జరిగే రౌండ్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ కోరారు. ఆదివారం కడప నగరంలో ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప, సిపిఐ ఎంఎల్ లిబరేషన్పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య, ప్రజాసంఘాల నాయకులు కారు ఆంజనేయులు, రమణ, ప్రసాద్, దేవర శ్రీ కృష్ణ లు పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప లో ఉక్కు పరిశ్రమ పూర్తతే ఉద్యోగా, ఉపాధి అవకాశలు వస్తాయని అదేవిధంగా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందాన్నారు. కడప బెంగళూరు రైల్వే లైన్ పెండ్లిమర్రి వరకు నిర్మాణం చేసి ఆపేశారని, మొన్నటి వరకు పెండ్లిమర్రి వరకు నంద్యాలా డెమో రైలు నడుస్తున్నాడని కానీ ప్రభుత్వల నిర్లక్ష్యం వలన మధ్యలేనే ఆగిపోయిందని, తక్షణమే రైల్వే లైన్ నిర్మాణం కోసం ఉద్యామించాల్సిన అవసరం ఉందని, రైల్వే లైన్ పూర్తతే కడప జిల్లా అభివృద్ధి మరో మైలురాయి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ కేశవ పాల్గొన్నారు.



## తగిన ఆధారాలు, మరింత సమాచారంతోటి పిల్ దాఖలు చేయాలి

(పిల్ వేసే ముందు హోం వర్క్ చేయండి- ఢిల్లీ హైకోర్టు)

బద్వేలు లీగల్, నవంబరు 30 ప్రభాతవార్త :

ప్రభుత్వ రంగ బ్యాంకులు, వాటి బాహ్య నియామక సంస్థలు లేదా ఏజంట్లను నియంత్రించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన పిటీషన్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ, జస్టిస్ గేదెల తుషార్ రావు ధర్మాసనం కొట్టివేసింది. పిల్ దాఖలు చేసే ముందు హోం వర్క్ చేయాలని వార్తా పత్రికల నివేదికలను ఆధారంగా వ్యాజ్యాలు దాఖలు చేయవద్దని ఫిర్యాదుదారున్ని ధర్మాసనం హెచ్చరిస్తూ కేవలం వార్తా పత్రికల నివేదికల ఆధారంగా పిల్‌ను దాఖలు చేయడం సరి కాదని, తగిన ఆధారాలతోనే పిల్ దాఖలు చేయాలని వార్తా పత్రికల నివేదికలతో పాటు ఆ అంశానికి సంబంధించి తగిన ఆధారాలను శోధించి సమర్పించాలని పిటీషనర్‌కు సూచిస్తూ ధర్మాసనం స్పష్టం చేసింది. కెనరా బ్యాంకు నిర్వహణలోని పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ నియామకాలలో జరిగిన అవకతవకలపై సెబి లేదా సిబిఐ చేత ధర్యాప్తు జరిపించాలని పిటీషనర్ కోరారు. నియామకాలలో అక్రమాల గురించి ఒక నిర్దిష్ట విజిల్ బ్లోయర్ బ్యాంకుకు ఫిర్యాదు చేయడంతో ధర్యాప్తు జరిగిందని, దానిలో ఏమీ లేదని తేలడంతో ముగించారని న్యూస్ పోర్టల్ నివేదించిన తరువాత ధర్మాసనం పిటీషన్‌ను ఆఫ్ బేక్డ్ అని పేర్కొంది. వార్తా పత్రికల నివేదికల సాక్ష్యాల విలువలను ధర్మాసనం ప్రశ్నిస్తూ సరైన ఆధారాలతో ధృవీకరించకపోతే కోర్టు వార్తా పత్రికల నివేదికలను పరిగణన లోనికి తీసుకోదని కూడా వెల్లడించింది. వార్తా పత్రిక నివేదికకు విలువ ఉందా? సాక్ష్యంగా ఉపకరిస్తుందా? లేదా? అనే సంబంధిత అంశాలపై పరిశోధన చేయాలని, పిల్ దాఖలు చేసే ముందు సంబంధిత అంశంపై ఇతర నివేదికలను కూడా పరిశీలించాలని పిటీషనర్‌కు ధర్మాసనం సూచించింది. ఇందుకు సంబంధించి వార్తా పత్రిక చదివిన తరువాత దానిలో ఏ అంశాన్ని గుర్తించారు? నేరం జరిగితే సెబి లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని ఎందుకు సంప్రదించలేదంటూ పిటీషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను అంత తేలిగ్గా తీసుకోవద్దని వార్తా పత్రికల నివేదికలు 1 లేదా అంతకు మించిన సమాచారం సేకరించిన తరువాతే పిల్ దాఖలు చేయాలని, స్వంతంగా హోం వర్క్ చేసిన తరువాతే పిల్ దాఖలు చేయాలని ధర్మాసనం పేర్కొంది.

## ఇంటర్నెషనల్ గజ్మా అవార్డు వశిష్ట స్కూల్ సొంతం




సుండుపల్లి ,నవంబర్ 30,ప్రభాతవార్త :

అంతర్జాతీయ స్థాయిలో మలేషియా దేశంలో నిర్వహించిన ప్రపంచ దేశాల విద్యార్థులు పాల్గొన్న విశ్వం ఎద్యు టెక్ ల్యాబ్ హైదరాబాద్ వారు నిర్వహించిన అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీ పరీక్షలలో వశిష్ట, చైతన్య పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ రెడ్డయ్యరాజు తెలిపారు నాలుగవ తరగతి విద్యార్థి పృథ్వి ఇంటర్నేషనల్ గజ్మ కంపీటీషన్ అవార్డును మరియు థర్డ్ ప్రైజ్ సాధించినందుకు హైదరాబాద్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో విశ్వం ఎడుటెక్ ల్యాబ్స్ హైదరాబాద్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ , శ్రీ సతీష్ బాబు గ పృథ్వి అను విద్యార్థి భారతదేశం తరుపున థర్డ్ ప్రైస్ సాధించినందుకు విద్యార్థి పృథ్విని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కొండూరు రెడ్డయ్య రాజు విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మరియు అబాకస్ ఉపాధ్యాయురాలు నాగవేణిని మరియు రాయలసీమ విశ్వం ఎద్యుటెక్ ల్యాబ్ మేనేజర్ మరియు అబాకస్ ట్రైనర్ నాగార్జున ని అభినందించారు. ఈ సందర్భంగా వశిష్ట చైతన్య పాఠశాలల కరస్పాండెంట్ డాక్టర్ కొండూరు రెడ్డయ్య రాజు భారతదేశం తరఫున పృథ్వి అనే విద్యార్థి కష్టపడి ఇంటర్నేషనల్ గజ్మా కంపిటేషన్ అవార్డును మరియు వరల్డ్ స్థాయి థర్డ్ ప్రైజ్ ను సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని, ఉపాధ్యాయులను అభినందించారు.

## క్యాన్సర్ వైద్య పరీక్షలు




వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, మహిళలు

పీలేరు నవంబర్ 30 ప్రభాతవార్త:

పీలేరులో శ్రీశ్రీనివాస ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ (పాప్ స్మీయర్ స్క్రీనింగ్ టెస్ట్) వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కాకతీయ కిడ్స్ కేర్ లో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సాయంతో శ్రీశ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ పీలేరులో సంజీవిని ఉమెన్ హెల్త్ కేర్ పేరిట సర్వైకల్ క్యాన్సర్ అవగాహన నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మెడిగో హాస్పిటల్ గైనకాలజిస్టులు, ఇతర వైద్య నిపుణులు 53 మందికి పాప్స్మియర్ వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే మహిళలకు గర్భాశయ సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యకరమంలో శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ పివి బ్రహ్మారెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శశి కుమార్ రెడ్డి, డాక్టర్ జిలాని, డాక్టర్ షమీం, షబ్బీర్, వెంకట్ పాల్గొన్నారు.

## మఠం వాసికి డాక్టరేట్ ప్రధానం

బద్వేలు, నవంబర్ 30, ప్రభాతవార్త



బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన చెన్నా సుమలత గౌరవ డాక్టరేట్ పొందినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె కర్నూల్‌లోని ఓ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తోంది. సుమలత విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఏం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భౌతిక శాస్త్ర విభాగం నందు ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది చేంజ్ ఇన్ స్ట్రక్చరల్ ల్యూమినిసెన్స్ ప్రాపర్టీస్ ఆఫ్ డైస్ప్రోజియం టెర్బిజియం అయాన్స్ డోప్డ్ జింక్ బిస్మత్ బేరియం బోరో ఫ్లోరో టెల్యూ రైట్ గ్లాస్సెస్ ఫర్ లేజర్ అప్లికేషన్స్. అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం వారు సుమలతకు డాక్టరేట్ ప్రధానం చేసి చేసారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై తాను పరిశోధనలు చేసి తన తల్లిదండ్రులు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు.

## భక్తులతో సందడిగా మారిన రెడ్డెమ్మకొండ

గుర్రంకొండ, నవంబర్ 30, ప్రభాతవార్త

చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీరెడ్డెమ్మకొండలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ప్రతి ఆది, గురువారాలలో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకొంటుంటారు. మహిళలు సంతానంకోసం పుష్కరిణిలో స్నానమాచరించి అమ్మవారి గర్భగుడిలో తడి బట్టలతో వరపడుతుంటారు. రెడ్డెమ్మతల్లి కృపతో సంతానం కలిగిన మహిళలు చీర, సారె, బంగారు, వెండి, గోధానంతో పాటు మొక్కులు చెల్లించుకొంటుంటారు. మరికొంతమంది భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ ఆలయానికి హిందు, ముస్లింలు అనే తేడా లేకుండా భక్తులు రెడ్డెమ్మతల్లిని దర్శించుకొంటుంటారు. మన జిల్లాల నుండీనేకాక కర్నాటక, తమిళనాడు నుండీ భక్తులు తరలివస్తుంటారు. వరపడిన మహిళలకు సంతానం కాకపోతే అమ్మవారి వారసుల దగ్గర పసురు త్రాగి వెళుతుంటారు.